ప్రజాశక్తి

ఆదివారం 26 జనవరి 2025 8 పేజీలు




శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

జనం గుండెల్లో కమ్యూనిస్టు కళాకారులు

◆ఆత్రేయ, నెల్లూరు కాంతారావు నెల్లూరీయులే
◆సిపిఎం మహాసభల ప్రత్యేకం

నెల్లూరు జిల్లాలో ప్రజా కళాకారులు, కవులకు ప్రత్యేక స్థానం ఉంది. మనసు కవి ఆచార్య ఆత్రేయ తన రచనలతో కమ్యూనిస్టు పార్టీకి ఊతమిచ్చారు. ప్రముఖ సినీ నటుడు నెల్లూరు కాంతారావు కమ్యూనిస్టుపార్టీలో కీలకం పనిచేశారు. అభ్యుదయ భావాలు పెంపొందించడంలోనూ, ప్రజలను ఎర్రజెండా వైపు ఆకర్షించడంలోనూ ప్రజా కళాకారులది ప్రత్యేక స్థానం. నెల్లూరుజిల్లాలో సిపిఎం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న సమయంలో కమ్యూనిస్టు కళాకారులు గురించి చెప్పుకోవడం సముచితంగా ఉంటుంది.


ఆచార్య ఆత్రేయ


నెల్లూరు కాంతారావు


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మనసు కవి ఆచార్య ఆత్రేయ నెల్లూరీయులు. సూళ్లూరుపేట తాలూకా మంగళంపాడు గ్రామంలో 1921 మే 7న జన్మించారు. 'కళ కళకోసం కాదు ప్రజల కోసం " అనే ఉద్దేశంతో ఏర్పడి, పనిచేస్తున్న ప్రజానాట్య మండలిలో ఆయన దీర్ఘకాలం పనిచేశారు. బ్రిటీష్ ఆదిపత్యం, స్వాతంత్ర్య పోరాటం, జాతీయ ఉద్యమ స్ఫూర్తిని తన రచనలతో ఆత్రేయ కలిగించారు. 1940 నాటికి మార్క్సిస్టు సిద్ధాంతాలు, భౌతికవాదం, యువ కులను ఆకర్షించింది. 1942–50లో నాటక రంగం ప్రజల్లో నాటుకు పోయింది. భూమి కోసం భుక్తి కోసం, పేదల విముక్తి కోసం సాగిన అనేక పోరాటాల్లో కళాకారుల కృషి అండగా నిలిచింది. ఆత్రేయ రచనలు, ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం నింపిందని చెబుతారు. ఆత్రేయ కేవలం రచయితే కాదు. దర్శకులు కూడా కొండముది గోపాల రాయశర్మ రాసిన ఎదురీత నాటక ప్రదర్శనలో ఆత్రేయ ప్రతిభ బయటకొచ్చింది. గరికపాటి రాజారావుకు ఆయన పరిచయం అయ్యారు. పరివర్తన, ఎన్‌జిఒ, ఈనాడు, డాక్టర్ కోట్నీసు, విశ్వశాంతి, ఎవరు దొంగ రచనలు ఆత్రేయలోని ప్రజా కోణం బయటపెడతాయి. 1952 ఎన్నికల సమయంలో ఆత్రేయ రాసిన ఎవరు దొంగ నాటకం ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చింది. అప్పుట్లో కమ్యూనిస్టులు పెద్ద సంఖ్యలో వి జ య ం సాధించారు. వైపాడులో నిర్వహించిన ప్రజా నాట్య మండలి శిక్షణ శిబిరంలో ఆత్రేయ పాల్గొని శిక్షణిచ్చారు. ఆత్రేయ రచయిత కాకుండా మంచి నటుడు కూడా కమ్యూనిస్టు పార్టీపై నిషేదం విధించిన సమయంలో ఆయన సినిమా రంగంలోకి వెళ్లారు. అనేక పాటలు, అభ్యు దయ ఉద్యమాలకు ప్రేరణ ఇచ్చారు. కమ్యూనిస్టుగా ఆత్రేయ జీవించారు.

నెల్లూరు కాంతారావు..!

నెల్లూరు కాంతారావుగా

▶ 2లో



సింహపురి సాంస్కృతిక ఉత్సవాలు..!

27, 28,29 తేదీల్లో ముత్తుకూరు గేట్ వద్ద .. ◆తమ్మారెడ్డి భరద్వాజ్, గోరేటి వెంకన్న హాజరు


తమ్మారెడ్డి భరద్వాజ్ గోరేటి వెంకన్న

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సింహపురి సాంస్కృతిక ఉత్సవాలు ఈనెల 27,28,29 తేదీల్లో నిర్వహిం చనున్నారు. నగరంలోని ముత్తు కూరు గేట్ సెంటర్‌లో కామ్రేడ్ రుద్రరాజు సత్య నారాయణ రాజు కళా ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి రోజూ సాయంత్రం 4 గంటల నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 27వ తేదీ సాయంత్రం 4 గంటలకు సినీ దర్శకులు, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గాయకులతో ఆలాపన, రేబాల కళాకారుల డప్పుల విన్యాసం, నెల్లూరు సిటీ నుంచి పండరి భజన, నేలటూరి పాళెం నుంచి జడకోలాటం, శాస్త్రీయ నృత్యాలు, నాగరాజ ఈవెంట్స్ డాన్స్, ఆర్‌టిసి కాలనీ వారి వేమన రూపకం, సుందరయ్య నగర్ వారి జనం కోసం, దామరమడుగు వారి రైతు నాటిక, చిన్న పిల్లల నృత్యాలు నిర్వహిస్తారు.

28న రెండో రోజు మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, ఐద్వారాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఆలాపన, 15వ డివిజన్ నుంచి డప్పుల విన్యాసం, ఒంగోలు నుంచి కోలాటం, నెల్లూరు సిటి జడకోలాటం, శాస్త్రీయ నృత్యాలు, కళాంజలి ఆర్కెస్ట్రా, నెల్లూరు సిటి జానపద నృత్యాలు, యల్లాయపాళెం గిరిజన నృత్యం, బుజబుజ నెల్లూరు వారి ఆయా రే మే డే డాన్స్, శ్రీధర్ మాట్లాడే బొమ్మ, బుజబుజ నెల్లూరు వారి పాడుదమా స్వేచ్ఛాగీతం, ప్రజారోగ్య వేదిక తియ్యటి ముప్పు, రాష్ట్ర కేంద్రం నుంచి ఏ కులం నీది నాటిక నిర్వహిం చనున్నారు.

29 వతేదీ మూడో రోజున తెలంగాణ ఎంఎల్‌సి, ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న సీనియర్ రంగ స్థల నటి రేబాల శ్రీలక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఆలాపన, డప్పుల విన్యాసం, జోసఫ్‌పేట వారి కోలాటం, ఆత్మకూరు నుంచి ఏకలవ్య నృత్య రూపకం, శాస్త్రీయ నృత్యాలు, సుందరయ్య కాలనీ వారి సెల్యూట్ సుందరయ్య , చిట్టిబాబు డాన్స్ ఈ వెంట్స్, వీర తెలగాణ నాటిక, పద్యనాటకం నిర్వహించనున్నారు. మూడ్రోజులపాటు జరిగే ఉత్సవాలకు ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేస్తుంది.

పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు

నేడు గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు : గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఈ వేడుకలను పురస్కరించుకుని శనివారం పోలీసుల కవాతు రిహార్సల్స్ జరిగింది. పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పరేడ్ బాగుంది. ఇదే స్ఫూర్తితో రేపు కూడా పరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి వచ్చే ముఖ్య అతిథి, అతిథులు గౌరవార్ధం ఇచ్చే వందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరినీ డిఎఫ్ఎండి ద్వారా తనిఖీ చేసి పంపాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. జెండా వందన కార్యక్రమానికి విచ్చే యు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమర యోధులు, విద్యా ర్థులు , ప్రజలకు సరియైన సదుపాయాలపై పలు సూచనలు చేశారు కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య , అడిషనల్ యస్.పి.(ఏఆర్) ముని రాజ , డిఎస్‌పి ఏఆర్ చంద్ర మోహన్ , ఎస్‌బి డిఎస్‌పి శ్రీని వాసరావు , ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, ఆర్ఐ రా జారావు, ఆర్ఐ ఎంటి అంక మరావు, ఆర్ఐ హెచ్‌జి పౌల్ రాజు, సిఐ వెంకటేశ్వ రరావు ఉన్నారు.


పోలీసుల కవాతును పరిశీలిస్తున్న ఎస్‌పి కృష్ణకాంత్

నవాబుపేటలో వ్యక్తి దారుణ హత్య

▶ 8లో

మేయర్ భర్త అరెస్టు

▶ 8లో


ఓటరు దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ఓ ఆనంద్, విఎస్‌యు విసి ఎస్ విజయ భాస్కరరావు

ఓటే వజ్రాయుధం..!

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కోరూ ఓటు నమోదు చేసుకోవడంతోపాటు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదనివిలువైనదని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉప కులపతి ఎస్ విజయభాస్కర్ రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులతో కలసి విక్రమ సింహపురి విసి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఆర్ డి ఓ లు మానవహారం నిర్వహించారు. అనంతరం జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విసి విజయభాస్కర్ రావు మాట్లాడుతూ, రాబోయే కాలంలో దేశ భవిష్యత్ ను నిర్దేశించే యువత తమ ఓటు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి యువత నూతన సంవత్సర పండుగను ఉత్సావంతంగా చేసుకున్నట్లుగానే,

▶ 2లో

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : కాంగ్రెస్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలోవిపక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ నిత్యం ప్రజాసమస్యల పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆ పార్టీ నాయకులు శ్రీనివాసులరెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు చేవూరి దేవకుమార్‌రెడ్డి ఆదేశంతో 'తాలిబఛావో' నిరసన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నగరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 8 నెలలు పూర్తి కావస్తున్నా ఎన్నికల సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. నిరుద్యోగుల భృతి, రూ.3 వేలు, జాబ్ కేలండర్ వంటి అంశాలన్నీ వట్టి మాటలుగానే మిగిలిపోయాయన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

జనం గుండెల్లో

కమ్యూనిస్టు కళాకారులు

మొదటి పేజీ తరువాయి

తెలుగు చిత్ర సీమలో పేరు తెచ్చుకున్న ఆయన కమ్యూనిస్టు. 1931 జనవరి 24న నెల్లూరులో జన్మించారు. యువజన సంఘం జిల్లా నాయకుల్లో ఒకరుగా పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీ సభ్యులుగా పనిచేశారు. నెల్లూరు నుండి కమ్యూనిస్టుపార్టీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. "మూగ మనసులు" సినిమాను నిర్మించి కొన్ని సినిమాల్లో నటించారు. తొలి తరంలోనే కాంతారావు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల వైపు వచ్చారు. నెల్లూరు నగరంలో కనకమహల్ సొంత థియేటర్ ఉండేది. మతోన్మాదుల పట్ల కఠినంగా ఉండేవారు. యువజన సంఘం నాయకులుగా , కమ్యూనిస్టులు మంచి పేరు తెచ్చుకున్నారు. అప్పట్లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు మధ్య పెద్ద యుద్ధమే జరిగేది. కాంతారావు ప్రతి సమయంలోనూ దాడులను తిప్పికొట్టేవారు. డాక్టర్ రామచంద్రారెడ్డి కౌన్సిలర్ గా కమ్యూనిస్టుపార్టీ నుండి చీలినప్పుడు, కాంతారావు కూడా కౌన్సిలర్‌గా గెలిచారు. కమ్యూనిస్టు కౌన్సిలర్‌గా మంచి పేరు తెచ్చు కున్నారు. కాంతారావు కమ్యూనిస్టుగానే కాకుండా మంచి సినీ నటుడు, నిర్మాత. 1948,49,50లో జరిగిన కుస్తీ పోటీల్లో పాల్గొని మూడు సార్లు ప్రథమ బహుమతి పొందారు. 1948-1952లో మద్రాసులో జరిగిన ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం పొందారు. మల్ల యోధుడులా మంచి ప్రపంచ ప్రఖ్యాత సాధించారు. సినిమా రంగంలో నెల్లూరు కాంతారావుగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన నెల్లూరు నగరంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు.



'పది' విద్యార్థులకు ప్రేరణ తరగతులు

ప్రజాశక్తి-కందుకూరు

సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కందుకూరులోని ఐదు మండలాల వసతి గృహాలకు సంబంధించి పదవ తరగతి విద్యార్థులకు శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజ్‌లో ప్రేరణ , కెరీర్ గైడెన్స్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికారికత అధికారి, నెల్లూరు కె శోభారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా శ్రీ గాయత్రి విద్యా పరిషత్తు కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణ ,కందుకూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఏ వి రమణయ్య , వసతి గహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 10వ తరగతి సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ చేత ఇంగ్లీషు, హిందీ, మ్యాథమెటిక్స్, తెలుగు, సైన్సు ,సోషల్ , సైకాలజీ మోటివేషన్ క్లాసులు నిర్వహించాచరు.



నివాళి అర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

విఆర్ కోట విఆర్ఎ మృతి

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలోని వీరాఘవని కోట విఆర్‌ఎగా పనిచేస్తున్న మాలకొండయ్య అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం విఆర్ కోటలోని మాలకొండయ్య ఇంటి వద్ద ఆయన భౌతికకాయన్ని రెవెన్యూ అధికారులు సందర్శించి నివాళు లర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీనివాస్ రావు, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఎం.రమణయ్య,గ్రామ రెవెన్యూ అధికారి అమానుల్లా ఖాన్, విఆర్ఎలు దత్తు,(శీను,గ్రామ నాయకులు, కొండప నాయుడు,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సంతాపం తెలిపారు.

ఓటే వజ్రాయుధం..!



లింగసముద్రంలో..

హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఓటరు దినోత్సవం ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారిత, జాగురుకత, భద్రత కల్పిస్తూ, సమాచారాన్ని అందించడమన్నారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఏఎస్పి సిహెచ్ సౌజన్య అడిషనల్ యస్.పి.(ఏఆర్) మునిరాజ , ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు , డిఎస్‌పి ఏఆర్ చంద్రమోహన్ , ఏఓ చంద్రమౌళి , లీగల్ అడ్వైజర్ , ఎస్‌బి సిఐ లు, ఆర్ఐలు, ఇతర డిపిఒ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

సంవత్సరాలకు వచ్చే ఎన్నికల పండుగ లో కూడా ద్విగుణీకరించిన ఉత్సాహంతో పాల్గొనాలని అన్నారు. అభివద్ధి చెందిన దేశాల ఎన్నికల్లో 95 శాతం మంది ఓటు హక్కును వినియోగించ ుకుంటున్నారన్నారు.కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కుయని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా చాలామందికి ఓటు హక్కును కల్పించామన్నారు. ఇంకా జిల్లాలో 18 ఏళ్ళు నిండిన దాదాపు 60 వేల మంది ఓటరు గా నమోదు చేయించుకోవాల్సిన వారున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు గురించి భాధ్యత తీసుకోవాలన్నారు. పాఠశాల స్థాయిలోనే ఓటు హక్కు గురించి అవ గాహనా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, భారతదేశంలో ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లటానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటరు దినోత్సవ స్ఫూర్తితో యువత అందరూ ఓటు హక్కు నమోదుకు సిద్ధం కావాలన్నారు. డిఆర్ఓ ఉదయ భాస్కరరావు,ఆర్డిఓ అనూష, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి,ఆర్ ఐ ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని ఎస్‌పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకోని ఎస్‌పి కార్యాలయంలో పోలీసు అధికారులతో, సిబ్బందితో ఓటు

ప్రజాశక్తి - లింగసముద్రం :జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గులు పోటీలు ఏర్పాటుచేసి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ కె.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు గురించి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం.రమణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, బిఎల్ఓ లు కంప్యూటర్ ఆపరేటర్ మదన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో ఓటు హక్కు మీద అవగాహన కల్పించడం కోసం ఎలక్షన్ కమిషన్ వారు నిర్వహించిన వ్యాసరచన, డిబేట్ , క్విజ్ పోటీల్లో కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. నెల్లూరు జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో డిబేట్ లో కళాశాల సెకండ్ బి.ఎ విద్యార్థి కే.శివకుమార్ (తతీయ బహుమతి) క్విజ్ పోటీలో ఎం. ప్రేమ్ సాయి థర్డ్ బి.ఏ (తతీయ బహుమతి) గెలుచుకోవడం జరిగింది. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదగా శనివారం ఈ బహుమతులు అందుకున్నారు. కందుకూరు నియోజకవర్గం స్థాయిలో క్విజ్ పోటీలో ఎం.ప్రేమ్ సాయి, కే.శివ కుమార్, ఆర్.మహేష్, ఎస్‌కె.సైదాబీల బహుమతులు గెలుచుకున్నారు. డిబేట్ పోటీలో కె శివకుమార్, కె అశ్విని, ఎన్. వెంకట్రావు బహుమతి గెలుచుకున్నారు. వ్యాసరచనలో లక్ష్మీ స్రవంతి, ఆర్ మహేష్, ఎస్కే సైదాబీ, ఎం ప్రేమ్ సాయిలు బహుమతులు గెలుచుకున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని టిఆర్ఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో విద్యార్థిని వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ , దేశభక్తియుత రీల్స్ తయారు చేసే పోటీలనునిర్వహించారు. . విద్యార్థులు చేత ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. గెలుపొందిన పొందిన విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు అందించారు.టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అనేక రకాల కార్యక్రమాల్లో పాల్గొంటూ వారి సత్తాని చాటుతున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ విద్యార్థులను అభినందించారు. బహుమతులు సాధించిన విద్యార్థిని విద్యార్థులని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ,కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ప్రశంసా పత్రాలు అందజేత

15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కందుకూరు నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన క్విజ్, వక్తత్వ పోటీలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనపరిచారు. బి.నిహారిక (ప్రథమ స్థానం), షేక్ నజ్లీన్(తతీయ స్థానం),ఎంవియల్ నిహారిక (తతీయ స్థానం) లో నిలిచి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు.బిఆర్ ఆక్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు అభినందించారు.



కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా బహుమతులందుకుంటున్న విద్యార్థులు



సబ్ కలెక్టర్ శ్రీ పూజ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

టిడిపిలో చేరిన మహదేవపురం సర్పంచ్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో మహాదేవపురం గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పద్మ, కోమ్మిరెడ్డి వెంకట్రావు, అన్నపురెడ్డి వెంకటరావు, 7వ వార్డుకు చెందిన వైసిపి ఎస్‌సి రాష్ట్ర కార్యదర్శి రావినూతల రాజు వైసిపికి రాజీనామా చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.. సర్పంచ్ తో పాటు 15 కుటుంబాల వారు పార్టీలో చేరారు.. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి మంత్రి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహాదేవపురం గ్రామస్థులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో బాగా పని చేస్తున్నారని తెలిపారు. సీఎం తోపాటు స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పనితీరు చాలా బాగా ఉందని చెప్పారు. పార్టీలో ఉన్న వారిని సొంత కుటుంబ సభ్యులుగా ఎమ్మెల్యే ఇంటూరి చూసుకుంటున్నారని అన్నారు. గౌరవం మరియు కందుకూరు అభివద్ధి కోసం పార్టీలో చేరుతున్నట్టు వివరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు పార్టీ నాయకులు గుళ్లా శ్రీనివాసులు, గుళ్లా బ్రహ్మయ్య మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరుతున్న మహాదేవపురం వైసిపి నాయకులు

అభివృద్ధిలో చదువే కీలకం

ప్రజాశక్తి-కోవూరు

సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే ప్రధాన ఆయుధమని మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శనివారం జిల్లా పరిషత్ ద్వారా వచ్చిన విజయదీపికలను 10వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి అనేది అత్యంత కీలకమని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి కష్టపడకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. జిల్లా స్థాయిలో ఈ పాఠశాలకు ఒక మంచి గుర్తింపు ఉందని, దానిని రెట్టింపు చేసేలా ప్రతి విద్యార్థి ఒక దఢ సంకల్పాన్ని ఎంచుకోవాలన్నారు. యువనేత బెల్లంకొండ విజయకుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులంతా నూరుశాతం ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఎంతో వ్యయప్రయాసలతో చేర్చి అందజేసిన ఈ విజయదీపికలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిస్థాయిలో వద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు టవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి పలు సూచనలు చేశారు. అనంతరం 224 మంది విద్యార్థినిలకు విజయదీపికలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బహుమతి అందజేస్తున్న దృశ్యం

గీతాంజలి విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ బిటెక్ చదువుతున్న డి. నవ్యశ్రీ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ మేరకు శనివారం కళాశాలలో విద్యార్థిని అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్ఠలను మరింత ఇనుమడింప జేశారన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి డి. నవ్యశ్రీ నథింగ్ లైక్ ఓటింగ్ ఐ వాట్ ఫర్ షూర్ అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించి కలెక్టర్ ఆనంద్ బహుమతి అందజేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ప్రణాళిక పై మండల్ టీమ్ తనిఖీ

ప్రజాశక్తి-కావలి: స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న వంద రోజుల విద్యా నిర్వహణ ప్రణాళిక పై మండల టీమ్ మండల విద్యాశాఖాధికారి బి.గోవిందయ్య ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలన చేస్తూ వారి పరీక్షల మూల్యాంకనాలను అంచనా వేస్తూ,వారికి ఇంకాముప్పైరోజులు మాత్రమే ఖచ్చితంగా ఉందని, వారు ఇంకా బాగా శ్రమపడాలని తెలియచేస్తూ, ఏకాగ్రతతో చదివితే ఉత్తీర్ణత సాధించడమే కాక మంచి ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పాటు అవుతుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యా మ్ అధ్యక్షతన పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేయించి కొన్ని ప్రత్యేకమైన సలహాలు సూచనలు ఇస్తూ మంచి ఫలితా లను సాధించడంలో ఉపాధ్యా యులు తమ వంతు పాత్ర వహించాలని ఆవిధంగా బోధన అందిస్తూ పిల్లలచే ఎక్కువగా చదివించడం రాయించడం చేయాలని తెలియచేసారు. తదుపరి మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ పోషకాహార రుచిని శుచిని పరిశీలన చేసి కితాబు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్హయ్యా మ్ పాల్గొన్నారు.



కడప ఎక్స్‌ప్రెస్ బస్సు పున:ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.:కడపకు ఎక్స్‌ప్రెస్ బస్సు సోమవారం నుంచి పున్నప్రారంభిస్తు న్నట్లు ఎపిఎస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీని వాసులు తెలిపారు. ఇటీవల రద్దుచేసిన ఈ ఎక్స్ ప్రెస్ బస్సును ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిల ఆదేశాలు, ఉద్యోగులు,వ్యాపారుల విజ్ఞప్తి మేరకు పున్నప్రారంభిస్తు న్నట్లు తెలిపారు. ఈ బస్సు కావలిలో ఉదయం 6.45 గంటలకు బయలుదేరి కడపకు 11.50 గంటలకు చేరుతుందని, తిరిగి కడపలో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి, కావలికి సాయంత్రం 6.30 గంటలకు చేరుతుందని వివరించారు. గతంలో సరైన ఆదాయం లేనందున రద్దు చేయబడిన ఈ సర్వీసును ఉద్యోగులు, వ్యాపారులు ఇతర ప్రయాణికులు వినియోగించుకుని ఆదరించాలని కోరారు.

పలుచోట్ల ఓటర్ల దినోత్సవం


విడవలూరులో సన్మానిస్తున్న దృశ్యం


టిపి గూడూరులో



బుచ్చిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విడవలూరు

18 ఏళ్ళు నిండిన ప్రతి యువత ఓటు హక్కును కలిగిఉండటం, వినియోగించు కోవడం రెండూ అతిముఖ్యమని తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు.శనివారం విడవలూరు లోని ఓటర్స్ కు 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలోని ఓటర్స్ కు అధికారులు పలు సూచనలు, సలహాలు చేశారు.ఈ సంద ర్భంగా తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ భవిష్యత్తు ను నిర్దేశించే యువత తమ ఓటు ను తప్పనిసరిగా నమోదు చేసుకోవా లన్నారు. ప్రతి యువత నూతన సంవత్సర పండుగను ఉత్సాహవంతంగా చేసుకున్నట్లు గానే, ప్రతి ఐదు సంవత్సరాలకు వచ్చే ఎన్నికల పండుగ లో కూడా ద్విగుణీకరించిన ఉత్సాహంతో పాల్గొనాలని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఎన్నికల్లో 95 శాతం మంది ఓటు హక్కును వినియోగించు కుంటు న్నారన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నా మని, తద్వారా నూతన ఓటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచు కోవాలని తహశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు అన్నారు.తహశీల్దార్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ బస్టాండ్ సెంటర్ వరకు ఓటర్లకు అవగాహన కల్పించేందుకు శని వారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వివిధ ప్రలోభాలకు గురి కాకుండా సమాజానికి అనుకూలంగా ఉపయోగిం చుకో వాలన్నారు. ఓటు హక్కుకు అర్హులైన వారు తప్పనిసరిగా వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు

ప్రజాశక్తి-కావలి

కావలి ఆర్‌డిఒ. ఎం. సన్నీ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వయో వృద్ధ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఓటర్లు, అధికారులచేత ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో కావలి తహశీల్దారు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తహశీల్దార్ కార్యాలయంలో శనివారం ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్లు జాతీ య ఓటర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని కేంద్రాలలో వయోవృద్ధ ఓటర్ల (సీనియర్ సిటిజన్ల)కు సన్మానాలు చేశారు. మహిళా ఓటర్లకు ము గ్గుల పోటీలు నిర్వహించారు. యువ ఓటర్లకు వ్యాస రచన పోటీలు నిర్వహించి ఎన్నికల సంఘం ధ్రువీకరణ పత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. మం డల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ శివయ్య, సీనియర్ సహా యకులు వెంకటేష్ , ఆర్‌ఐ ద్వారకానాథ్, కంప్యూటర్ సహాయకులు అశ్విని, విఆర్ఓలు, సంబంధిత బిఎల్ఓలు పాల్గొన్నారు.పి. శ్రావణ్ కుమార్, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఓటర్లతో ర్యాలీ నిర్వహించారు.


రక్తదానం చేస్తున్న దృశ్యం

285 మంది విద్యార్థులు రక్తదానం

ప్రజాశక్తి-కావలి

స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రిపబ్లిక్ డే సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం ఎన్. ఎస్.ఎస్.వలంటీర్ల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్ ప్రోత్సాహం మేరకు 285 మంది విద్యార్థులు రక్త దానం చేశారు.స్థానిక రెడ్ క్రాస్ సొసైటీలో రక్తనిల్వలు పెంచే కార్యక్రమంలో భాగంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కె. రామకృష్ణ పర్యవేక్షణలో రెడ్ క్రాస్ డాక్టర్ మౌనిక,టీం సేవియర్స్ ఫౌండర్ ప్రణీత్,ప్రమోటర్ పి. ధీరజ్ కుమార్ ల ఆధ్వర్యంలో అత్యధికమంది విద్యార్థులు రక్తదానం చేశారు.కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. శేషయ్య మాట్లాడుతూ, అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అన్నారు.రక్తదానం ప్రాణదానంతో సమానమన్నా రు.అత్యవసర సమయాల్లో ఆది ప్రాణాలను నిలబెడుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ చైర్మన్ డి. రవి ప్రకాష్,కూరపాటి నారపరెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, రోటరీ సభ్యులు నల్లూరి రవికుమార్, సురేష్,పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.ఈ రక్త దాన శిబిరాన్ని కళాశాలలో నిర్వహించడం పట్ల కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దొడ్ల ప్రత్యూష రెడ్డి,అకాడమిక్ ఇన్‌ఛార్జ్ దొడ్ల లిఖిత్ రెడ్డి, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

మీడియేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-కావలి:గుంటూరు లోని మెడికల్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం మీడియా షన్‌పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహిం చినారు.ఈకార్యక్రమంలో కావలి న్యాయ వాదులు ఐ.సాయి ప్రసాద్, పి.సునీల్ కుమార్ సింగ్ లు అక్కడికి హాజరైన స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బబితని మరో న్యాయ మూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మీడియేషన్ కార్యక్రమాన్ని న్యాయ వాదులకు నిర్వహించారు .కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూ ర్తులు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ సమస్యలకు పరిష్కార దిశగా మీడియేషన్ పని చేస్తుందన్నారు. కోర్టుకు వచ్చిన కక్షిదారులకు, ఇరు పార్టీల వారికి విడతల వారిగా కౌన్సిలింగ్ నిర్వహించి వారి మధ్య రాజీ మార్గం చేయవచ్చు అన్నారు.ఈ మీడియేషన్ కార్యక్రమంలో న్యాయ వాదుల పాత్ర కీలకం అని సెక్రటరీ బబిత తెలిపారు.కార్యక్రమంలో న్యాయ వాదులు, పాల్గొన్నార

పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలంలో పశు సంవర్ధక శాఖ తరఫున నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలను యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ ఎడి డాక్టర్ గురుజయంతి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువైద్య సిబ్బంది మండలంలో మూడు టీములుగా విడిపోయి ఒక్కో టీములో ఎహెచ్ఎలు, జిఎంలు, ఎస్ఎస్ఒలు 5మంది చొప్పున వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. శనివారం నాటికి 18 గ్రామాలలో పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించామన్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు లేగ దూడలకు నట్టల నివారణ మందులను తాగిస్తున్నారని తెలిపారు. పెద్ద బర్రెలకు ఎడపడ్డలకు పాల సామర్థ్యం పెంచేందుకు ఏలిగ పాములు, జలగల మందులను, వాటికి అవసరమైన మందులను సరఫరా చేస్తున్నామన్నారు. బర్రెలకు పచ్చిక దోమ, గాలికుంటు టీకాలు వేయకపోతే ఆ టీకాలు కూడా వేస్తున్నామన్నారు. పెద్ద పశువులకు తిరగ కట్టడం, ఒళ్ళు కట్టడం, కట్టకుండా ఉండడం, ఈనిన తర్వాత మూడేళ్ల యినా కట్టకుండా ఉండడం, ఐదేళ్ల వరకు కట్టకుండా ఉన్న పడ్డలకు గర్భకోశ వ్యాధులను పరీక్షించి మందులు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. గొర్రెలు, మేకలకు ఈ సంవత్సరం నట్టల నివారణ మందులు ఉచితంగా ఇస్తున్నామన్నారు. గ్రామాలకు వెళ్లినప్పుడు వాళ్ళ ఇళ్లకు వెళ్లి దూడలను పరీక్షించి మందులు అందజేస్తుండడంతో పశువుల యజమానులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి వచ్చి చూడాలని కూడా వారు కోరుతున్నారని తెలిపారు. మాంసపు కృతులు ఉన్న గడ్డిని పెంచుకొని పశువులకు మేతగా ఉపయోగించడం వల్ల పాల దిగుబడి పెరుగుతుందన్నారు. బోరు మోటారు ఉండి అరెకరం పొలం ఉన్నవారు ఈ గడ్డిని పెంచుకోవచ్చన్నారు. టీకాలు వేయించడం వల్ల పాల దిగుబడి తగ్గుతుందని అనుకున్న వారు భయాందోళన చెందకుండా టీకాలు వేయించాలని ఆమె కోరారు.



ఆటో డ్రైవర్‌లకు అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఆటో డ్రైవర్‌లకు రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించి శనివారం ఎస్ఐ సైదులు, సిఐ వేమారెడ్డి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆటో డ్రైవర్లందరినీ పిలిచి, రోడ్డు భద్రతా నియమాల గురించి జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు, ఎక్కువ మంది ప్యాసింజర్లను ఎక్కించుకోకూడదని, రాత్రిపూట వెళ్లేటప్పుడు రెండులైట్లు తప్పనిసరిగా వేసుకొని వాహనం నడపాలని, టర్నింగ్‌తో తిరిగేటప్పుడు ఇండికేటర్ వేయాలని, జంక్షన్ క్రాస్ చేసేటప్పుడు రెండు వైపులా చూసి నడపాలని, అవి నిర్ధారించుకున్న తర్వాతే వాహనాన్ని రోడ్డు దాటించాలని సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పేట ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

అదుపుతప్పి లారీ బోల్తా..

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామం చెరువు దగ్గర జాతీయ రహదారి వద్ద చీరాల నుండి నెల్లూరుకు వెళ్తున్న బియ్యం లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ మేరకు.. జాతీయ రహదారి భద్రత సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని భారీ క్రేన్ సహాయంతో లారీని పక్కకు తీసి లారీలో ఉన్న డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో మెరుగైన వైద్యం నిమిత్తం కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

గుంతలమయంగా ఆత్మకూరు బైపాస్..

- ప్రజలకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని రెండు కిలోమీటర్ల పొడవున్న ఆత్మకూరు బైపాస్ రహదారి పట్టణం నుండి నేషనల్ హైవేకు అనుసంధానంగా ఉంది. గుంతలమయంగా ఉండడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో ఈ రహదారి లో ప్రతినిత్యం ఉదయం 500మంది సాయంత్రం 300మంది వాకింగ్ చేయడం పరిపాటి. అయితే ఈ గుంతలమయం రహదారి లో ఎదురుగా ప్రయాణిస్తున్న వాహనాలు గుంతలు తప్పించే క్రమంలో పాదాచారులపైకి వస్తుండడంతో వారు పడి గాయాలపాయాలైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక గుంతలు లేని రోడ్ల ఏర్పాటు చేస్తామని సంక్రాంతి కల్లా కొత్త వ్యక్తులు గ్రామాలలో వస్తే ఆశ్చర్యపడేలా రోడ్ల గుంతలు మరమ్మతులు చేయిస్తామని ఆర్భాటపు ప్రకటనలు చేసింది. అయితే క్షేత్రస్థాయి లో పరిశీలిస్తే పలు రోడ్లల్లో ఇప్పటికీ అలానే దర్శనమిస్తున్నాయి. దాంతో ప్రజలు మండి



రోడ్డుపై గుంతలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నాయకులు పరిశీలించి గుంతల మయంగా ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి మరమ్మతులు వెంటనే చేయాలని 2004 సంవత్సరంలో అప్పటి ఎంఎల్ఎ లక్ష్మయ్యనాయుడు హయాంలో ఈ బైపాస్ రోడ్డును రూపొందించారు. అనంతరం 2021లో అప్పటి ప్రభుత్వం కొంతమేర మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం గుంతలమయంగా తయారైంది.

సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్‌రాజు, బస్టాండ్ శాఖ కార్యదర్శి ఎస్థాని శనివారం ఈ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాల, గిరిజన సమాఖ్య హాస్టల్, పాలిటెక్నిక్ కళాశాల ఈ బైపాస్ రోడ్డులోనే ఉన్నాయన్నారు. అంతేకాకుండా నర్సాపురం, వెంకట్రావుపల్లి, వాసిలి గ్రామాల నుండి ఆత్మకూరుకు రావాలంటే ఈ బైపాస్ రోడ్డు నుండే రావాలని తెలిపారు. నిత్యం రద్దీగా ఉంటున్న ఈ రోడ్డు గుంతలమయంగా ఉండడంతో ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు, పాలకవర్గం పరిశీలించి ఈ రోడ్డుకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు.

అదేవిధంగా ఆత్మకూరు మండలంలోని నల్లపరెడ్డిపల్లి రోడ్డు ఎటు చూసినా గుంతల మయంగా ఏర్పడిందని, ఈ రోడ్డు మీదుగా నల్లపురెడ్డిపల్లి, మురుగళ్ల, కనుపూరుపల్లి గ్రామాలకు నిత్యం వాహనాలు తిరుగుతుంటాయన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వాహనం నడుపుతూ ఉంటారని, ఈ రోడ్డును కూడా ప్రభుత్వం వెంటనే మరమ్మతులు చేయాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



పలు స్కూళ్లల్లో తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని గ్రామాల స్కూళ్లల్లో ప్యూరిటేషన్ ఎన్‌రోల్‌మెంట్ తనిఖీల్లో భాగంగా పలు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జి.కస్తూరి, పి.విజయలక్ష్మి తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని ఆదేశాల మేరకు, పేట మండలంలోని పందిపాడు ఎంపిపిఎస్, ఎంపిపిఎస్ (ఎస్‌సి), గండువారిపల్లి స్కూళ్లను తనిఖీ చేశామని, ఆ తనిఖీలో స్కూల్ కాంపౌండ్ వాల్, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్, రూమ్స్ అవైలబుల్, పిల్లల హాజరు, విద్యార్థుల గైర్హాజరు తదితర విషయాలను ఆరా తీశామని, ఈ అన్ని విషయాలను సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేశామన్నారు. అదేవిధంగా కస్తూరి, పెద్దఅబ్బిపురం, చిన్న అబ్బిపురం గ్రామాలకు సంబంధించిన స్కూలును తనిఖీ చేశామని, పత్రిక ముఖంగా తెలియజేశారు.



ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రాథమిక పాఠశాలల్లోనే 3, 4, 5 తరగతులను కొనసాగించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 3, 4, 5 తరగతి విద్యార్థులను మళ్లీ ఆ పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియజేయాలని ఎంఇఒ-2 ధనలక్ష్మికి శనివారం స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ నాయబ్ రసూల్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని తీసుకురావడంతో ప్రాథమిక పాఠశాల నుండి తరలించడంతో చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కూలి పనులకు వెళ్లే పిల్లల తల్లిదండ్రులు స్కూల్‌కు పంపే సమయం కుదరక పోవడంతో పిల్లలతో సతమతం అవుతున్నారన్నారు. కూలి పనికి వెళ్లినప్పుడు పిల్లలు ఇంటి దగ్గరే ఉండాల్సి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు ఉంటా పెంచలయ్య, కన్యమనకుల వెంకటరమణ, ఓరుగంటి రమణ, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, క్రీడల్లో రాణించాలని సిఐ గంగాధర్ పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయడం మంచి పరిణామమన్నారు. ఆత్మకూరు పట్టణంలోని 13వ వార్డు పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్ ప్రాంగణంలో జిల్లా నెహ్రూ యువ కేంద్ర వారి సహకారంతో సైడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 13వ వార్డు పరిధిలో ఎస్ఎస్ఎస్ యూత్ క్లబ్ కమిటీ మెంబర్స్‌కు శనివారం స్పోర్ట్స్ మెటీరియల్‌ను సిఐ చేతుల మీదగా యూత్ క్లబ్ సభ్యులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ గంగాధర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యువత చెడు అలవాట్లకు వ్యసనా లకు అలవాటు పడకుండా నెహ్రూ యువ కేంద్రం వారి సౌజన్యంతో స్పోర్ట్స్ మెటీరియల్‌ను తన ద్వారా అందించడం మంచి పరిణామమన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి నుండి ఒక స్పోర్ట్స్ మెన్‌గా తయారై వారి కుటుంబ ఆర్థిక మూలాలను అధిగమించి వారి కుటుంబ సభ్యులకు సహాయ పడాలని తెలియజేశారు. అలాగే ప్రస్తుతం జాతీయ రహదారిభద్రత వారోత్సవాలు సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబ సభ్యుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్టు ధరించాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి అనారోగ్య సమస్యలను తెచ్చుకోవద్దన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వాగాల శ్రీహరి, సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి.కోనయ్య, యూత్‌క్లబ్ ప్రెసిడెంట్ యు.సుధాకర్, బి.బాబు, మనోజ్ సునీల్, కె.వెంకటేశ్వర్లు, యూత్ క్లబ్ మెంబర్స్, మహిళలు సుమారు 70మంది పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కిట్ అందజేస్తున్న సిఐ గంగాధర్

కుష్టువ్యాధి గుర్తింపుపై సర్వే

ప్రజాశక్తి-ఉదయగిరి


మండల పరిధిలోని అప్పసముద్రంలో కుష్టువ్యాధి గుర్తింపుపై ప్రభుత్వ వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి తిరుగుతూ అనుమానిత మచ్చలను ఎవరికైనా ఉన్నాయా.. లేదా.. అన్న విషయంపై సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు శరీరంలో స్పర్శ లేని భాగాలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ మచ్చలపై పలు రకాల అంశాలపై అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ మన్సూర్ అలీ ఎంఎల్ హెచ్‌పి సురేశ్, ఎఎన్ఎం పద్మావతి, ఆశ విస్తీరమ్మ, లత పాల్గొన్నారు.



కుష్టువ్యాధి గుర్తింపుపై సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

సర్పంచ్ చెంచురత్నంకు నివాళులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



సంగం మండలం - వీర్లగుడిపాడు గ్రామ సర్పంచ్ చెంచురత్నం గుండెపోటుతో శుక్రవారం మరణించడంతో వీర్లగుడిపాడు గ్రామంలోని వారి స్వగృహానికి శనివారం టిడిపి నాయకులు వెళ్లి చెంచురత్నం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని టిడిపి అభిమానులు, కార్యకర్తలు ఆయన మృతదేహానికి టిడిపి జెండా కప్పి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి చంద్ర వెంకట సుబ్బానాయుడు, మాజీ జెడ్‌పిటిసి గంగపట్నం చంద్రశేఖరయ్య, జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కొర్రపాటి మంజులా నాయుడు, అప్పారావుపాలెం సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు పయ్యావుల ప్రభాకర్ నాయుడు, నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మొగల్ యస్దాని, కొలగట్ల గ్రామ నాయకుడు వరదారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు పయ్యావుల మారుతి నాయుడు, శీనయ్య హాజరయ్యారు.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలకు సిఐ గంగాధర్ శ్రీకారం చుట్టారు. శనివారం ఆత్మకూరు సిఐ, ఎస్ఐ జిలాని ఆత్మకూరు పట్టణంలోని ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, షాపు యజమానులు వారి పరిధి దాటి వ్యాపారాలు కొనసాగించే నేపథ్యంలో షాపు పరిధి దాటకుండా కట్టడి చేశారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ఆత్మకూరు డిఎస్‌పి స్థానిక మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఎక్కడైతే ఖాళీ ప్రదేశాలు ఉన్నాయో.. సెంటర్ పార్కింగ్ చేయమని ఆదేశాలు వచ్చాయన్నారు. ఈ విషయాన్ని ఎస్‌పి కృష్ణకాంత్ దృష్టికి తీసుకెళ్లామని, అలాగే స్థానిక మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి రెండువైపులా ఎక్కువ వెడల్పు ఉండి డివైడర్ లేని దగ్గర సెంటర్ పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. అందులో భాగంగా మహాలక్ష్మమ్మ చెట్టు దగ్గర ఇవాళ ప్రారంభించామన్నారు. సుమారుగా రెండు వైపులా కూడా 50 నుండి 60 షాపులు ఉన్నాయని, షాపులకు వచ్చే వాళ్లకు షాపు ఓనర్లకు పార్కింగ్ చేసుకోవడం వల్ల ఆ సెంటర్ విశాలంగా ఉందని తెలిపారు. రాకపోకలకు అంతరాయం కలగకుండా ఈ ట్రాఫిక్ నియంత్రణ చేసినట్లు ఆయన తెలిపారు.



ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న సిఐ గంగాధర్

సిపిఎం మహాసభల ఉత్తేజం..!

" ప్రజా ఉద్యమాల కిల్లా.. నెల్లూరు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) రాష్ట్ర 27వ మహాసభలకు సంసిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో సీతారాం ఏచూరి (అనిల్ గార్డెన్) నగర్‌లో నిర్వహించనున్న మహాసభలు విజయవంతానికి ఊరువాడలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వాహనాలకు స్టిక్కర్లు, వాల్‌పోస్టర్లు, ప్రచార జాతాలు, పాట సీడీలతో మహాసభల ప్రచారం ఊపందుకుంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మహాసభల ఏర్పాట్లు పరిశీలించారు. జనవరి 27, 28, 29 మూడ్రోజులు స్థానిక ముత్తుకూరు గేట్ సెంటర్‌లో సింహపురి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 3న నగరంలో జరగనున్న భారీ ర్యాలీ, బహిరంగ సభలకు పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎ బేబి, బి వి రాఘవులు హాజరుకానున్నారు. సభలను విజయవంతం చేయడానికి ఆ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు..."


- ఊరు..వాడ.. విస్తృత ప్రచారం - రెడ్‌షర్ట్ వలంటీర్ల శిక్షణ శిబిరాలు
- ప్రజానాట్య మండలి పాటల సీడీల ఆవిష్కరణ
- 27, 28, 29 సింహపురి సాంస్కృతిక ఉత్సవాలు


నెల్లూరు సిటీ రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

దక్షణ భాతర కమ్యూనిస్టు పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య, సింహపురి సిపిఎం నిర్మాత జక్కా వెంకయ్య స్ఫూర్తితో 47 సంవత్సరాల తర్వాత నెల్లూరు నగరంలో నిర్వహిస్తున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల విజయవంతానికి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఉత్సాహం, ఉత్తేజంతో కదులుతున్నారు. మరోవారం రోజుల సమయం మాత్రమే ఉండడంతో జిల్లాలోని ప్రధాన పట్టణాలు, పల్లెలు, ఊరు..వాడల్లో సిపిఎం మహాసభల ప్రచారాన్ని ఆ పార్టీ నేతలు తీసుకెళుతున్నారు. జిల్లాంతటా వాల్‌పోస్టర్లు, గోడరాతలు, వాహనాలకు స్టిక్కర్లు, జాతాలు, మైక్ ప్రచారం నిర్వహిస్తున్నారు. వ్యవసాయ కార్మికులు, ట్రాన్స్‌పోర్టు కార్మికులు, మహిళా సమస్యలు, రాజ్యంగ పరిరక్షణ, కార్మికవర్గ కర్తవ్యాలు, పేరుతో పెద్దఎత్తున సదస్సులు నిర్వహించారు. సిపిఎం కార్యాలయానికి రంగులు వేస్తున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పి.మధు, రాష్ట్ర కార్యదర్శవర్గ సభ్యులు డి.రామాదేవి, వి.వెంకటేశ్వర్లు మహాసభల ఏర్పాట్లను పరిశీలించారు. ఆయా డివిజన్లు, శాఖలు గ్రూపు మీటింగుల ఏర్పాట్లు చేసి, మహాసభల విశిష్టత, ప్రదర్శన, బహిరంగ సభల విజయ వంతం, జనసమీకరణ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర విషయాల పై ఏర్పాట్లు చేస్తున్నారు. 3వ తేదీ స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ నుంచి నిర్వహించనున్న ప్రదర్శన, బహిరంగ సభలను ఆపార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు., సీనియర్ నేత జక్కా వెంకయ్య లేకుండా జరుగుతోన్న రాష్ట్ర మహాసభలకు ఎలాంటి లోటు లేకుండా సమిష్టిగా బాధ్యతలు తీసుకొని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర నలు మూలల నుంచి హాజరు కానున్న ప్రతి నిధులకు భోజనం, వసతి, నెల్లూరు ప్రాధాన్యతను చాటుకునేలా చూస్తున్నారు.


నెల్లూరు రూరల్ రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు



ప్రదర్శన, బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు..!

1978 తరువాత 47 సంవత్సరాలకు నెల్లూరులో జరుగుతోన్న రాష్ట్ర మహా సభలు కావడంతో నెల్లూరు ప్రజలకు, ప్రతినిధులకు చిరకాలం గుర్తుండేలా సభలు నిర్వహించడానికి ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చేస్తుంది. 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఆత్మకూరు బస్టాండ్ నుంచి భారీ ప్రదర్శన జరగనుంది. నెల్లూరు జిల్లా నుంచే కాకుండా ప్రకాశం, చిత్తూరు, కడప, తిరుపతి జిల్లాలతోపాటు రాష్ట్ర నలుమూలల నుంచి సిపిఎం, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. ప్రదర్శనలో యల్లాయపాళెం డప్పులదళం, తిరుపతి, ప్రకాశం నుంచి కళాకారులు, కోలాటాలు, భజన బృందాలు, విచిత్ర వేషధారణలు ఉంటాయి. 27వ రాష్ట్ర మహాసభల సూచికంగా 27మంది మహిళలు చీరలతో, ఎర్రజెండాలు చేబూని ప్రదర్శనలో పాల్గొననున్నారు. భారీ రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికే నెల్లూరు రూరల్, నగర కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు నిర్వహించారు. విఆర్‌సి మైదానంలో జరిగే బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బహిరంగ సభలకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, ఎంఎ బేబి, బివి రాఘవులు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొననున్నారు.


పిల్లర్లు మాత్రమే ఉన్న కూలిన బస్టాండ్ ప్రాంతం

బస్టాండ్ లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట గ్రామంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ ఎస్సార్ అహ్మద్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు, యువత మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం బస్టాండ్ సెంటర్లో ఉన్న విశ్రాంతి గృహం కూలిపోవడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ముఖ్యంగా మహిళలు, బస్సుల కోసం ఎర్రటి ఎండలో అంగళ్ల దగ్గర పడి కాపులు కాస్తున్న దృశ్యం చూస్తుంటే హృదయ విదారకంగా ఉంటుందన్నారు. కనీసం వారికి పబ్లిక్ టాయిలెట్స్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. గతంలో నిర్మించిన ప్రదేశంలోనే ఎండకు, గాలికి కాసేపు సేద తీరడానికి కొద్దిపాటి విశ్రాంతి గృహం అయినా నిర్మించాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు అయితే జనం తాకిడి చాలా తీవ్రంగా ఉంటుందని, ఆ విషయాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించి, మెరుగైన వసతులు కల్పించేలా బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టాలని పేట గ్రామస్తులు, సిపిఎం నాయకులు సలాం, సిఐటియు నాయకులు, మాజీ కార్యదర్శి అస్లాం, దిల్షాద్, తదితరులు వేడుకుంటున్నారు.



పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని కావలిఎడవల్లి రైతు భరోసా కేంద్రం సంబంధించిన వేల్పులగుంట గ్రామంలో శనివారం పశు ఆరోగ్య శిబిరాన్ని షేక్.అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ శిబిరంలో 34మంది రైతులకు గానూ, 46 పశువులకు చికిత్స అందించారు. ఆరు పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకలు, దూడలు, పాడిపశువులకు నట్టల నివారణ మందులు తాపించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు అస్గర్, చంద్రబాబు, ఖాజా నవాజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



విరాళాల సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడే రమణయ్య సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీ నుండి ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జిల్లాలో జరిగే సిపిఎం 27వ మహాసభలను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లాలో ఈ మహాసభలు 47 సంవత్సరాలు తర్వాత రెండోసారిగా జరుగుతున్నాయని ఈ మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని వెనుకబడిన మెట్ట ప్రాంతం చేపట్టాల్సిన సమస్యలపై చర్చలు జరిపి, ప్రతిఒక్కరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య, నాయబ్, నాయకులు, గ్రామస్తులున్నారు.

సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికి పిలుపు


ఎఎస్‌పేటలో...

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

నెల్లూరులో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జరిగే సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని గ్రామాల్లో కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి గ్రామం లోనూ, వాడవాడలా గోడపత్రికలు అంటించి, కరపత్రాలు ప్రతి ఇంటికి అందజేశారు. ప్రతిఒక్క రైతు సోదరుడు, నిరుద్యోగులు, పాల్గొనాలని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ తీరును తప్పుబడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు తగ్గించాలంటూ ధర్నా చేసి, తాము అధికారం లోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పిన కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోకుండా, స్మార్ట్ మీటర్లు యథేచ్ఛగా బిగిస్తూ, ప్రజలపై మరింత భారాన్ని మోసే దిశగా అడుగులు వేస్తుందని ఎద్దేవా చేశారు.


ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరులో రెండోసారి జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల ను జయ ప్రదం చేయాలని బైక్‌లకు దుకాణాలకు పలు కూడళ్లు, సెంట ర్‌లలో సిపిఎం నాయ కులు నాయబ్ స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని బండగానిపల్లిలో ప్రచారంలో భాగంగా స్టిక్కర్లను అంటిస్తూ జిల్లాలో 47 సంవత్సరాలు తర్వాత రెండోసారి జరుగుతున్న ఈ మహాసభలను రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజా, వ్యవసాయ రైతులు ప్రజా సంఘాల కార్మిక యూనియన్లు ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బాలకృష్ణ, రజాక్, స్థానికులు పాల్గొన్నారు.


అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఆటోలకు స్టిక్కర్‌లను అతికించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ రాజకీయాలలో యువత, మహిళల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిన సింహపురి గడ్డపై నుండి భవిష్యత్ పోరాటాలకు మహాసభలలో రూపకల్పన చేస్తామన్నారు. మహాసభల్లో అధిక సంఖ్యలో భాగస్వాములై జయప్రదం చేయాలని కోరారు. మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్, సంధాని, కానగల శీను, నరసింహులు మాధవ్, షబ్బీర్, తదితరులున్నారు.


బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మండల అధ్యక్షులు గండవరపు శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం కార్యాలయంలో ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్న బహిరంగ సభ పోస్టర్‌ను శనివారం మండల, పట్టణ నాయకుల ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27వ రాష్ట్ర మహాసభల చలో నెల్లూరు బహిరంగ సభ ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు బస్టాండ్‌లో ప్రజాప్రదర్శనగా ఏర్పడి సాయంకాలం 5 గంటలకు విఆర్‌సి గ్రౌండ్‌లో బహిరంగ సభకు మండలంలోని నాయకులు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.



మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో మెళకువగా ఉండి రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి కె.వాణి పేర్కొన్నారు. జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికారికి సంస్థ ఆధ్వర్యంలో కావలి మండల న్యాయ సేవ అధికారిక సంస్థ సహకారంతో శనివారం బోగోలు మండలం కేంద్రంలోని వెలుగు కార్యాలయం ఆవరణలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ మహిళల హక్కులు పరిరక్షణ కోసం జాతీయ స్థాయిలో మహిళా కమిషన్ పనిచేస్తుందని, న్యాయ వ్యవస్థలో లోక్ అదాలత్ కూడా మహిళలకు చట్టాలపై అవగాహన పెంపొందిస్తూ ముఖ్యంగా మహిళల్లో న్యాయ విజ్ఞానాన్ని అందించి అందరికీ న్యాయం అందించే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కావలి సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ ఎం.శోభ అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళల వరకట్న నిషేధ చట్టం, లింగ నిర్ధారణ నిషేధ చట్టం బాల్యవివాహాల నిషేధంపై మహిళలకు అవగాహన కల్పించారు. జాతీయ న్యాయ సేవాధికారికి సంస్థ హెల్ప్‌లైన్ 15100 సాయం పొందాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ విక్రమ సింహ, స్పెషల్ మేస్త్రి పరశురాం, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది కెనడి, న్యాయవాదులు శ్రీదేవి, జయలక్ష్మి, అభిషేక్, బిట్రగుంట ఎస్ఐ భోజ్య నాయక్, మహిళలు పోలీస్ సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న మహిళలకు జ్యూట్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు.



ఉల్లాస్ కిట్ అందజేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎం పి.సతీష్‌కుమార్, ఎంఇఒ-2 సాయిప్రసాద్ నేతృత్వంలో ఉల్లాస్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో సాయిప్రసాద్ మాట్లాడుతూ ఉల్లాస్ పథకం పొదుపు సంఘాలలోని నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా మార్చడానికి ఏర్పాటు చేయబడిందని, పొదుపు సంఘాలను బలోపేతం చేయడానికి ఈ పథకం ఎంతో తోడ్పడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో 36మంది వాలంటరీ టీచర్స్, విఒఎలు, సిసిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబు..

ప్రజాశక్తి-ఉదయగిరి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పలు ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబవుతున్నాయి. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం మండల అభివృద్ధి కార్యాలయం తదితర కార్యాలయం విద్యుత్ అలంకరణలతో మూడు రంగుల తోరణాలతో సిబ్బంది ముస్తాబు చేసి జెండా వందనం సిద్ధం చేస్తున్నారు. ముందస్తుగా సిబ్బంది సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు కార్యాలయ ఆభరణాలను శుభ్రం చేసి తోరణాలతో ఆకర్షనీయంగా అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేంద్ర, మండల అభివృద్ధి కార్యాలయ ఎఒ సీనియర్ అసిస్టెంట్ నవాజ్, జూనియర్ అసిస్టెంట్ సమద్, ఎమ్‌డి ఆపరేటర్ ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల జాతీయ ఓటర్ల దినోత్సవం



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్, ఎఎస్ఒ రామకిషోర్ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని వారు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును డబ్బుకు అమ్ముకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ శాఖమూరి రత్తయ్యను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. హైస్కూల్ విద్యార్థులకు ఓటర్ దినోత్సవంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, సచివాలయ మహిళా పోలీసు సుప్రజ పాల్గొన్నారు.



ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ తహశీల్దారు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొదటగా ప్రభుత్వం వారు పంపిణీ చేసిన టీ షర్టులతో, బ్యాడ్జీలతో మండల తహశీల్దార్ కార్యాలయం నుండి మండల పరిధిలోని పురవీధులలో ప్రధాన కూడలి అయిన దర్గా సెంటర్, నగరా ఖాన్, మీదుగా మెయిన్ రోడ్డు వరకు స్కూలు పిల్లలతో, అగ్రికల్చర్, వెలుగు సిబ్బందితో బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారంగా ఏర్పడి, అంతసేపు నినాదాలు చేసి అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి అనే నినాదాలు ఇస్తూ ముగించారు. తదనంతరం తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ సిటిజనులకు, మొట్టమొదటిగా ఓటుహక్కు వినియోగించుకున్న వారికి, దుశ్శాలువాలను కప్పి, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్ వలీ, మండల పరిధిలోని విఆర్‌ఒలు అందరూ, వెలుగు ఎపిఎం సతీష్ కుమార్, అగ్రికల్చర్ ఎఇఇ శ్రీహరి, మండల సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : యువతీ యువకులు ఓటల్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రవేశపెట్టారని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు రెవెన్యూశాఖ ధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ నిర్వహించారు. ఆర్‌డిఒ కార్యాలయం నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, తహశీల్దార్ సుధీర్‌లతో కలిసి జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒ బి.పావని మాట్లాడుతూ 18యేళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటుహక్కు కలిగిన ప్రతిఒక్కరూ ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ధనానికి, కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధార పడి ఉందని, నేపథ్యంలో వారిని ఓటింగ్‌వైపు ప్రోత్సహించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 చలపతిరావు, విఆర్‌ఒలు, విద్యార్థులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం మండల ఎన్నికల ఆపరేటర్ అనుపమ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి తిప్ప జాతీయ రహదారి సంఘం మీదుగా ర్యాలీ నిర్వహించి ఓటుకు నోటు సమాజానికి చేటు, బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌బాబు హాజరై 18యేళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. తిప్ప కూడలి వద్ద దేశ ప్రజాస్వామ్యం,సంప్రదాయాలు, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతాయని తెలిపారు. కులం, మతం, వర్గం, భాష తేడా లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ సిటిజన్ ఓటరుకు చిరుసన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు భరత్‌కుమార్, ఆర్ఐ రమా కుమారి, టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, లేల్లపల్లి సుధీర్ బాబు, విఆర్‌ఒలు, విఒఎలు, సచివాలయ సర్వేయర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



బిట్రగుంటలో..



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల తహశీల్దార్ కార్యాలయంలో 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎం.సుభద్ర, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యతను, విలువను వివరిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్క విద్యార్థిని విద్యార్థి ఓటుహక్కు కలిగి ఉండాలన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు ఓటు విలువ గుర్తించి ఎన్నికలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా తమతమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యంపై తమ విశ్వాసాన్ని చాటి చెప్పాలని కోరారు. అంతేకాకుండా ఓటు హక్కును నిర్భయంగా మతం, ధనం, జాతి, కులం, భాష తదితర ఒత్తిడికి లోనుకాకుండా వినియోగించుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్‌కు తహశీల్దార్ ఎం.సుభద్ర, ఆర్ఐ సురేంద్ర సిబ్బందితో ఘన సన్మానం చేశారు. అలాగే కళాశాల విద్యార్థులు కార్యకలాపాల అధికారి కళాశాల విస్తరణ విభాగం ఆచార్యులు డాక్టర్ టి.గోపికృష్ణ, విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ జి.రఘునాథ రెడ్డి, డాక్టర్ ఎన్.సునీత, డాక్టర్ ఎ.వి.ఎస్.దుర్గాప్రసాద్, డాక్టర్ ఎం.కిషన్ తేజ్, డాక్టర్ జి.రమేష్, ఎమ్.కమలప్రియ, విద్యార్థులు పాల్గొన్నారు.



దగదర్తిలో..

ప్రజాశక్తి-దగదర్తి : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం సీనియర్ సిటిజన్‌లను యువ ఓటర్‌లను తహశీల్దార్ పి.కృష్ణ పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. దగదర్తి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి వెలుపాడు కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. మానవహారంగా ఏర్పడి సిబ్బందితో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కును అత్యంత కీలకమైన ఆయుధమన్నారు. ప్రతిఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కుపై ప్రతిఒక్కరిలో చైతన్యం కల్పించాలన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కష్టపడిన 15మంది బూత్‌స్థాయి అధికారులకు అవార్డును అందించామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, విఆర్‌ఒలు, పిఆర్‌ఎలు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

భార్య ఆచూకీ తెలపండి సారూ..

ప్రజాశక్తి-కొండాపురం

పోలీసులు తన భార్యను తీసుకెళ్లి ఆచూకీ తెలపడంలేదని మండలంలోని పార్లపల్లి అరుంధతీయవాడకు చెందిన గోసాల శామ్సన్ వాపోయాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. ఆరు నెలల క్రితం కలిగిరి మండలం గ్రామానికి చెందిన సన్నిధా అనే యువతితో తనకు ప్రేమ వివాహం జరిగిందన్నారు. వేర్వేరు కులాలు కావడం వల్ల యువతి తల్లిదండ్రులు ప్రేమవివాహానికి నిరాకరించడంతో పోలీసులు సమక్షంలో కౌన్సిలింగ్ జరిపి అమ్మాయి ఇష్టప్రకారం వివాహం చేసుకున్నట్లు తెలిపాడు. అప్పుడు ఆమె నాలుగు నెలల గర్భిణీ అని తెలిపాడు. జనవరి 21వ తేదీన అమ్మాయి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని కొండాపురం ఎస్ఐ అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో మహిళా పోలీసు లేకుండా తన భార్యను ఇంటిలో నుండి బలవంతంగా తీసుకెళ్లారన్నాడు. అంతేకాకుండా తన తల్లిదండ్రులను, తనను ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్ ఆ అమ్మాయిని మర్చిపోమని ఆమె ఇకరాదని, ఎక్కువ చేస్తే, తప్పుడు కేసులు పెట్టి లోపల వేస్తానని బెదిరించారన్నాడు. తమ తల్లిదండ్రులను కూడా ఉదయం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి అర్ధరాత్రి వరకు ఉంచుకొని ఇంటికి పంపుతున్నారని తెలిపాడు. ఈ విషయంపై కొండాపురం ఎస్ఐను వివరణ కోరగా.. అమ్మాయిని తీసుకెళ్లిన మాట వాస్తవమే అని ఒప్పుకున్నాడు. అయితే వీటన్నిటికీ సమాధానం చెప్పాలంటే స్టేషన్‌కు వచ్చి అడిగితే చెప్తానని తెలిపారు. అబ్బాయి తల్లిదండ్రులను తాను తీసుకురాలేదని, వారే వచ్చారని, పంపినట్లు సమాధానం చెబుతున్నారు.

తనకు న్యాయం జరగకుంటే తాను, తన కుటుంబం ఆత్మహత్య చేసుకుంటామని బాధితుడు వాపోతున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి తన భార్యను తన వద్దకు పంపాలని బాధితుడు వాపోతున్నాడు.

బాలికలపై అఘాయిత్యాలను రూపుమాపాలి

ప్రజాశక్తి-దగదర్తి



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

బాలికలపై జరిగే అఘాయిత్యాలను అడ్డుకోవాలని జిల్లా జడ్జికి వాణి అన్నారు. మండల కేంద్రమైన దగదర్తిలోని వెలుగు కార్యాలయంలో శనివారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలపై జరుగుతున్న దారుణాలు బలవంతపు గర్భస్రావాలపై మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేసి తప్పు చేసిన వారికి శిక్షపడేలా చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి సమాజంలో జరుగుతున్న ఆర్థిక నేరాలు గృహహింసలు మహిళల పట్ల చిన్నచూపు తదితరు నేరాలపై అవగాహన కలిగి ఉండి భారతీయ న్యాయ సంహిత చట్టంపై అవగాహన కలిగి ఉంటే తగున్యాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి చైతన్య, న్యాయవాదులు రోజా, సాల్మన్, శివకామేశ్వరి, ఎస్ఐ జంపానికుమార్, వెలుగు ఎపిఎం లలిత, తదితరులు పాల్గొన్నారు.

చమురు శుద్ధి కర్మాగారానికి భూముల గుర్తింపు..

దేశంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టు ఇది



ప్రజాశక్తి-కందుకూరు

భారత పెట్రోలియం కార్పొరేషన్ రామాయపట్నం ఓడరేవు పరిసరాలలో నిర్మించ తలపెట్టిన పెట్రోల్ రసాయనాల కాంప్లెక్స్ తో కూడిన చమురు శుద్ధి కర్మాగార ఏర్పాటుకు భూముల గుర్తింపు పూర్తయింది. 6వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును నిర్మించాలని భారత పెట్రోలియం కార్పొరేషన్ ప్రతిపాదించింది. ఇందుకోసం భూముల గుర్తింపు పూర్తయిందని కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ వి రామకష్ణ గుప్తా తెలిపారని ఎకనామిక్స్ టైమ్స్ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. భూములు గుర్తింపు పని పూర్తయింది కానీ భూసేకరణ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. రామాయపట్నం ఓడరేవు పరిసర గ్రామాలైన చేవూరు ,రావూరు, సాలిపేట లో రాష్ట్ర మారీ టైం బోర్డు అయిదు వేల ఎకరాలకు పైగా భూముల సేకరణకు నడుము బిగించింది. కావలి పట్టణంలో ఏర్పాటు చేసిన భూ సేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ద్వారా ఇప్పటికే భూముల సేకరించిన కొందరు రైతులకు నష్టపరిహారం కూడా అందించారు. ఈ భూములనే ప్రాజెక్టు ఏర్పాటుకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ గుర్తించింది. భూసేకరణ తో పాటు పర్యావరణ ప్రభావ మదింపు , వివరనాత్మిక ప్రాజెక్టు నివేదిక ,ఇంజనీరింగ్ నమోనాలు వంటి ముందస్తు సన్నాహాలను భారత్ పెట్రోలియం కార్పొరేషన్ పూర్తి చేయాల్సి ఉంది .ఈ పనుల కోసం 6100 కోట్ల రూపాయల నిధులను భారత పెట్రోలియం కార్పొరేషన్ కేటాయించింది. ముందస్తు సమాహాలన్నీ పూర్తి కావడానికి 6 నుంచి 9 నెలల సమయం పడుతుంది. మరో మాటలో చెప్పాలంటే వచ్చే డిసెంబర్లో గా ఈ పనులు అన్ని పూర్తి కావడంతో పాటు ప్రాజెక్టు వ్యయ్య అంచనాల తుది నివేదిక కూడా సమగ్రంగా తయారవుతుందని రామకృష్ణ గుప్తా తెలిపారు. తుదివ్యయ అంచనాల పూర్తి అయ్యాక 48 నెలల్లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుంది. వచ్చే డిసెంబర్ తర్వాత ప్రాజెక్టు నిర్మాణం నాలుగేళ్ల సమయం పడుతుంది. 2029 డిసెంబర్లో గాని 2030 జనవరిలో కానీ చమురు శుద్ధి కర్మాగారం తమ కార్యాలయ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు వార్షిక సామర్థ్యం 9 మిలియన్ పన్నులు. మరో మాటలో చెప్పాలంటే ఈ పరిశ్రమకు 9 మిలియన్ టన్నుల ముడి చమురు శుద్ధి చేసే సామర్థ్యం ఉంది. ముడిచమురు శుద్ధి చేసిన తర్వాత మూడు నుంచి మూడున్నర మిలియనల టన్నుల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులు లభిస్తాయి. మరో నాలుగు మిలియన్ టన్నుల వరకు బిత్తలన్ తదితర పెట్రోరసాయనాల ఉత్పత్తులు లబిస్తాయి. ఈ ప్రాజెక్టు వార్షిక సామర్ధయ్యం 9 మిలియన్ టన్నుల మాత్రమే అయినప్పటికీ నిర్మాణ ఖర్చు 95 వేల కోట్ల రూపాయలు పై మాటే .కేవలం 9 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం చమ్మరు శుద్ధి కర్మగారానికి ఇంత ఎక్కువ ఖర్చు కావడం మనదేశంలో ఇదే మొదటి సారిని రామకష్ణ గుప్త వెల్లడించారు. ఇంతకన్నా ఎక్కువ సామర్థ్యం గల చమురుశుద్ధి కర్మాగారం ఇటీవల కాలంలో తక్కువ ఖర్చుతో నిర్మించారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఈ ప్రాజెక్టు వ్యయ అంచనాలు కూడా పెరిగాయి.

ఓటు హక్కు ఒక ఆయుధం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు ఒక ఆయుధమని ఎన్ ఎస్ ఎ స్ ప్రోగ్రాం ఆఫీసర్ విజయమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశా లలో జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఒక ప్రత్యేక హక్కు మాత్రమే కాదు, పా లనా వ్యవస్థకు ఒక ప్రాథమిక మూ లస్తంభమన్నారు. 18 సంవత్సరా లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవా లని సూచించారు.తొలుత సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు.

అనంతరం విద్యా ర్థుల చేత ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధనంజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

జగనన్న కాలనీలోని సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక మహిళలు చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం మంగళ కట్ట జగనన్న కాలనీలోని పలు సమస్యలపై స్థానికంగా ఉంటున్న మహిళలు శనివారం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు మాట్లాడుతూ మంగళ కట్ట జగనన్న కాలనీలో కనీస మౌలిక సదు పాయాలు అందుబాటులో లేక కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆమెకు తెలియజేశారు.

మురుగు నీరు పోయేందుకు డ్రెయినేజీలు లేక రోడ్లపైనే బురదమయంగా ఉండటంవల్ల పందులు స్వైర విహారం చేస్తున్నాయని మహిళలు తెలియజేశారు. మంచినీటి సమస్య కాలనీలో చాలాకాలంగా అందని అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని చైర్ పర్సన్ కు తెలపడం జరిగింది. రోడ్లు గుంతల మయంగా ఉండడంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు కూడా రాలేని స్థితిలో రోడ్లు ఉన్నాయన్నారు.

అనంతరం చైర్ పర్సన్ మోర్ల సుప్రజా వినతి పత్రాన్ని స్వీకరించి అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చూస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



పచ్చళ్లు తయారు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

గ్రామీణ మహిళలు తమ నైపుణ్యం ద్వారా ఆర్థిక అభివృద్ధి కోసం అదా ని ఫౌండేషన్ కృషి చేస్తోంది. విజ్ఞాన కేంద్రం, వెంకటగిరి వారి ఆధ్వర్యం లో శనివారం పోర్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మధుర నగర్ లో మేకింగ్ ట్రైనింగ్ పచ్చళ్లు, ఊరగాయలు శి క్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతతో పౌష్టికాహారాన్ని ఎలా తయారు చే యాలి విషయంపై మేకింగ్ ట్రైనింగ్ ఊరగాయల తయారీ శిక్షణ 20 మంది మహిళలు శిక్షణ పొందారు. అదాని ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్స ల్టెంట్ డాక్టర్ ఆర్. సెల్వరాజ్ డాక్టర్ సిహెచ్ రమేష్ బాబుతో పాటు షేక్ షాహుల్ హమీద్, టి. అ రుణ్, కె. రమేష్ బాబు, పి. మురళి అదానీ ఫౌండేషన్ నుంచి శి క్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించా రు.

ఈ సందర్భంగా కేవీకేలోని హోం సై న్స్ సైంటిస్ట్ డాక్టర్ బి. విజయశ్రీ మా ట్లాడుతూ గ్రామీణ మహిళల జీవనోపాధికి శిక్షణ ఎంత ఉపయోగప డుతుందని తెలిపారు. అదాని కృష్ణ పట్నం పోర్ట్ లిమిటెడ్ సిఇఒ జగదీ ష్ పటేల్ ఆధ్వర్యంలో అదాని ఫౌం డేషన్ కృషి జీవనోపాధి పెంపుదల శిక్షణను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదాని విద్యా మందిర్ ప్రి న్సిపల్ శ్రీనివాసరావు, పెద్ద కాపు శివ, ఈశ్వరయ్య, గ్రా మస్తులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అలవాటు చేసుకోవాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

ప్రజాశక్తీ-కావలి

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కావలి జనతాపేట శాఖ, కావలి శాఖలు సంయుక్తంగా కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ లోని ఏ.పీ.టీ డబ్ల్యూ ఆర్ గురుకులం పాఠశాలలో శనివారం స్వచ్ఛతా పక్షాహం 2025 కార్యక్రమంను ఘనంగా నిర్వ హించారు.పాఠశాల వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగాలిప్రాంతీయ కార్యాలయం సీనియర్ మేనేజర్ కె.అజయ్ సింహ రెడ్డి,సరళ రుణ కేంద్రం కావలి విభాగం సీనియర్ మేనేజర్ జి. చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ, పిల్లలు పాఠశాల నుంచే స్వచ్ఛత, పరిశుభ్రత అలవాటు చేసుకోవాలని పాఠశాల సిబ్బందిని కోరారు. ఉద్యోగులకు అతి తక్కువ వడ్డీకే గహ, వాహన రుణాలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం బ్యాంకులో రిటైల్ ఫెస్టివల్ లోన్స్ క్యాంపెయిన్ ద్వారా 31.01.2025 వరకు గహ, వాహన, సాలరీ, మార్టిగేజ్ లోన్లకు ప్రాసెసింగ్ ఛార్జీలు, మార్టి గేజ్ ఛార్జీలు మినహాయించ బడ్డాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కావలి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ పమ్మలోనన్ సేతి, కావలి జనతాపేట బ్రాంచ్ మేనేజర్ కె. శ్రీకాంత్ , సరళ రుణ కేంద్రం కావలి విభాగం అసిస్టెంట్ మేనేజర్ కె.రాజశేఖర్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులుపాల్గొన్నారు.

బెల్లంకొండ' చొరవ స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు

బెల్లం కొండ విజయ్‌కుమార్ చొరవ స్ఫూర్తి దాయకమని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి తెలిపారు. ఈ పాఠశాలలోని విద్యార్థినులకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు గానూ తన సొంత నిధుల నుంచి యూనిఫామ్ ఏర్పాటుకు రూ.50 వేలు విరాళంగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి ఇటువంటి దాతల సహకారం ఎంతైనా అవసరమని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతామామరి, తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువులతో నాణ్యమైన పంట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జీవన ఎరువుల వాడకం వల్ల నాణ్యమైన పంట దిగుబ డి అవుతుందని ఇందుకూరుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల వ్యవసాయాధికారి వివి శిరీష రాణి అధ్యక్షతన తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాలెం గ్రామంలో జిఎపి పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏడిఎ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. సేంద్రియ ఎరువులు జీవన ఎ రు వులు వాడకం వలన నాణ్యమైన పంట మంచి దిగుబడి తో సాధించ వచ్చని రైతులకు సూచించారు. మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులకు రసాయన ఎ రువుల వాడకం తగ్గించమని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంఏఓ శిరీష రాణితో కలసి పొలా లను సందర్శించి చీడపీడలు ఏవైనా ఉన్నాయా అని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవ సాయ సహాయకులు ఎ స్.డి. షర్మిల, విద్యాసాగర్, శివ కుమార్, సుమంత్, ఏఈఓలు ప్రసన్న, హరిబాబు, రై తులు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

డెయిరీ డైరెక్టర్‌గా చినబాబిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విజయ డెయిరీ డైరెక్టర్ గా మండలంలోని వరిగొండ గ్రామానికి చెందిన కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం విజయ డెయిరీలో పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఖాళీగా ఉన్న బోర్డు డైరెక్టర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ పదవికి వరిగొండ పాల సొసైటీ అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చినబాబి రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి సహకారంతోనే తాను బోర్డు డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. తనను విజయ డెయిరీ బోర్డు డైరెక్టరు గా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన నూతన డైరెక్టర్ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ బాధ్యతను చిత్త శుద్ధితో నిర్వహించి అందరి మన్నన లను అందుకొంటానని శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అలాగే పాడి రైతుల అభ్యున్నతి కోసం తన వంతు కషి చేస్తానని చినబాబి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, జలదంకి హరి కృష్ణారెడ్డి, ఉప్పల కిషోర్ గౌడ్, కర్పూరపు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గొప్ప వ్యక్తి 'గొట్టిపాటి'

ప్రజాశక్తి-కావలి+కావలి రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న వ్యక్తి, కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండపనాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు 23వ సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎదుట గల గొట్టిపాటి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ రాజకీయాల్లో అంచెలంచెలు గా ఎదిగిన వ్యక్తి గొట్టిపాటి అని, కార్యకర్తల మనోభావాల కోసం, కార్యకర్తల రక్షణ కోసం ఎంత దూరమైనా వచ్చే వ్యక్తి గొట్టిపాటి అని తెలిపారు. సోమశిల ఉత్తర కాలువ కోసం తీవ్రంగా కృషి చేసి, నీటిని సాధించిన వ్యక్తి అని తెలిపారు. రైతులు పంటలు పండించుకొని ఆనందంగా ఉండటానికి కారణం ఆయనే అని అన్నారు. కార్యక్రమంలో గుత్తికొండ కిషోర్, జ్యోతి బాబురావు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, పొబ్బా సాయి విఠల్ పాల్గొన్నారు.

ప్రత్యేక కలెక్టర్‌కు పురస్కారం

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలందించినందుకు గానూ నెల్లూరు తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ వి.కె.శీనానాయక్ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన శీనానాయక్ ఓటింగ్ శాతం పెంచేందుకు విశేషంగా కషి చేసినందుకు, సమర్ధవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు గానూ రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అభినందించారు.


బాలికల జట్టు


బాలుర జట్టు

బాస్కెట్ బాల్ జట్లు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు

ఉమ్మడి ప్రకాశం జిల్లా. అండర్ 23. బాల బాలికల. బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక. కందుకూరు టి ఆర్ ఆర్. ప్రభుత్వ. జూనియర్ కళాశాలలో శనివారం జరిగింది. బాలురు 40 మంది, బాలికలు 20 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన బాల బాలికలను జిల్లా జట్టుక ఎంపిక చేశారు. విజయవాడ మేరీ. స్టెల్లా. కాలేజీలో. జనవరి. 28 నుంచి 31 వరకు జరిగే మొట్టమొదటి. అండర్ 23. రాష్ట్రస్థాయి. పోటీలలో వీరు పాల్గొంటారు. కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి పాల్గొని జిల్లా జట్లు బాగా ఆడి ప్రకాశం జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. అసోసియేషన్. సెక్రెటరీ. టి సుబ్బారావు. ప్రెసిడెంట్. వలేటి రవీంద్ర, అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సయ్యద్. జిలాని భాష పాల్గొన్నారు.

కవాతు కనువిందు..!

ప్రజాశక్తి-నెల్లూరు

సుదీర్ఘ కాలం తర్వాత నగరంలో ఫిబ్రవరి 1,2,3 తేదిలల్లో మూడు రోజుల పాటు సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఆ పార్టీ జిల్లా కమిటీ వేగంగా అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో సిపిఎం రూరల్ కమిటీ, నగర కమిటీలు నిర్వహించిన రెడ్‌షర్టు వలంటీర్లు చేపట్టిన కవాతు నగరవాసులను కనువిందు చేసింది. ఈ మహాసభల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు ప్రజానాట్య మండలి కళాకారులు జిల్లా వ్యాప్తంగా ఐదు రోజుల పాటు ప్రచార జాతా పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఆ విధానాల వల్ల ప్రజలపై ప్రభుత్వాలు మోపుతున్న ఆర్థిక భారాలను పలు రంగాలకు చెందిన కార్మికులను, మహిళలను, కర్షకులను చైతన్యపరిస్తూ ప్రచార జాతా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రవాణా రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం సంస్కరణల పేరుతో చట్టాలు సవరణ చేసి అమలు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ సదస్సులు నిర్వహించారు. మహిళా సదస్సులు, వ్యవసాయ, కార్మిక, కౌలు రంగాలకు చెందిన కార్మికులను చైతన్యం చేసేందుకు సదస్సులు నిర్వహిస్తూ ఒక ప్రణాళిక బద్ధంగా మహాసభల చివరి రోజు నగరంలో నిర్వహించే బహిరంగ సభకు భారీ స్థాయిలో ప్రజలు హాజరైయ్యే విధంగా సిపిఎం కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ మహాసభల ప్రాముఖ్యతను వివరిస్తున్నారు.

వీక్షణం

ప్రతి వార్డులోను పారిశుద్ధ్య కార్యక్రమాలు విధిగా చేపట్టాలని, క్రమం తప్పకుండా ప్రతి నిత్యం వార్డుల్లో ఇంటింటికి పారిశుద్ధ్య కార్మికులు వెళ్ళి చెత్త సేకరణ చేయాలని, కార్మికులు రాని పక్షంలో తనకు ఫోన్ ద్వారా సమాచారం అందజేయాలని ప్రజలకు కోరారు. దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో చర్చలు నిర్వహించేందుకు పాలకమండలితో సమావేశాలు నిర్వహించాలన్న ఆలోచన సైతం చేయకుండా కార్పోరేషన్ పాలకమండలి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రజలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో ట్రాఫిక్ పోలీసులు విఫలమైయ్యారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

మేయర్ భర్త జయవర్ధన్ అరెస్టు

కార్పొరేషన్‌లో ఉద్రిక్తత

ప్రజాశక్తి -నెల్లూరు :తన విధులకు భంగం కలిగించడమే కాకుండా ఓ గదిలోనిర్బంధించారంటూ కార్పోరేషన్ కమిషనర్ సూర్యతేజ సిసి ప్రవీణ్ శనివారం దర్గామిట్ట పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కార్పొరేషన్ కమిషనర్ సిసిగా పనిచేస్తున్న తాను అధికారి ఆదేశం మేరకు ఒక ప్రింట్ తీసి అందజేయాలని మేయర్ సిసి గదిలో ఉన్న కార్పోరేషన్ ఉద్యోగి షేక్ చాన్‌బాషాను కోరామని, ప్రింట్ అవుట్ తీసుకోవాలని చెప్పడంతో తాను మేయర్ ఛాంబర్లోకి వెళ్లానని, అదే సమయంలో మేయర్ భర్త జయవర్ధన్ అక్కడకు వచ్చి తన విధులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించారని, గదిలో బంధించారని సదరు ఉద్యోగి ఫిర్యాదు చేయడంతో



విచారణ చేపట్టిన దర్గామిట్ట సిఐ రోశయ్య మేయర్ భర్త జయవర్ధనన్ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం జిజిహెచ్ కి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టుకు హాజరు వరుస్తున్నట్లు మీడియాకు తెలిపారు.

నవాబుపేటలో వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు :వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. ఈసంఘటన నవాబుపేట పోలీస్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు. .నగరంలోని నవాబుపేటకు చెందిన మాబాషా ఆలియాన్ రోటీ మాబాషా (52) అనే వ్యక్తి దారుణంగా హత్యకు గురయ్యాడు. మతుడు బేకరీలో బిస్కెట్లు త యారు చేస్తు జీవనం సాగిస్తుండేవాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు కాగా ఒక కుమార్తె చనిపోయింది. రెండవ కుమార్తెను సయ్యద్‌కు పెళ్లి చేయాలని అనుకున్నారు. మాబాషా అతని ప్రవర్తన బాగోలేదని తెలుసుకొని పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో సయ్యద్



మాబాషాను చంపేందుకు ప్లాన్ వేసుకొని ఉన్నాడు. రోజు రోజుకు రోటీ మాబాషా పై కోపం పెంచుకున్నాడు సయ్యద్. శనివారం నవాబుపేట పరిధిలోని శ్రీనివాసనగర్ ప్రాంతంలో మాబాషాపై సయ్యద్ షాహిద్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడ్డ రోటీ మాబాషాను వైద్య చికిత్స నిమిత్తం నెల్లూరు నగరంలోని ఓ ప్రయివేట్ వైద్య శాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. చంపిన సయ్యద్ పోలీసు స్టేషన్‌లో లొంగి పోయాడు. సిఐ అన్వర్ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత పశువైద్య శిబిరాలు

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని విక్కిరాల పేట , అనంతసాగరం గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూడలు, గేదలకు డీ వార్మింగ్ మందులు పంపిణీ చేశారు. పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ జె. చంద్రమోహన్ సిబ్బంది ఎస్‌కె వెంకటేశ్వర్లు,పి విజయ,జి. విజయ్ సాగర్, పశు వైద్య సహాయకులు సుహాస్,శోభన్ బాబు లోకేష్,వేణు, షాజహాన్ ,విక్కిరాలపేట గ్రామ నాయకులు మన్నం శ్రీనివాసులు, అనంత సాగరం గ్రామ పార్టీ అధ్యక్షులు బైరపునేని. రమణయ్య, వినోద్, రామకృష్ణ ఉన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టౌన్‌లో కందుకూరు డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రత పట్ల అవగాహన కోసం హెల్మెట్లు ధరించి శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందు



కూరు డిఎస్‌పి బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ ద్విచక్ర వాహ నదారులు విధిగా హెల్మెట్ దరించాలన్నారు. హెల్మెట్లు ధరించడంవల్ల ప్రమాదాల నుంచి రక్షణ ఉంటుందన్నారు. ఈ విషయంపై ప్రజలు అవగాహన కలిగి ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి ఆయన అభినందనలు తెలిపారు.

ముగిసిన నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు, ప్రకాశంజిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావ్, ఒంగోలు ఆత్మ డిడి సుబ్రహ్మణ్యేశ్వరరావ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు గత 6 రోజులుగా కెవికే కందుకూరులో నడుస్తున్న పండ్లు, కూరగాయలు,చిరుదాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ శిక్షణ శనివారం ముగిసింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి ,ఒంగోలు ఆత్మా పీడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ




6 రోజుల శిక్షణ లో పాల్గొన్నారు. నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకొని ఉత్పత్తులను తయారు చేసి ఆన్ లైన్ లో , ప్రత్యేక్షంగా అమ్మకాలు చేసుకొని ఉపాధి పొంది ఆధాయాన్ని పొందాలని కోరారు. అత్మా డిడి సుబ్రహ్మణ్యేశ్వరరావ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న యువత స్టార్టప్ ఇండియా లేదా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ద్వారా ఒక ప్రాజెక్ట్ సమర్పించి సబ్సిడీ తో కూడిన లోన్లు తీసుకుని వ్యాపారం చేసుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. కెవికే హెడ్ డా. జి. ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఈ శిక్షణ వల్ల 14 రకాల ఉత్పత్తులను తయారుచేసి దాదాపు 76శాతం నైపుణ్యాలను పెంచగలిగామని, ఇప్పుడు వారాంతట వారే స్వయంగా ఉత్పత్తులు చేసుకొని అమ్మే స్థాయికి తీర్చిదిద్దామని తెలిపారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. నిహారిక మాట్లాడారు. శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, మయాంక్, వివేక్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..!

11వ డివిజన్‌లో జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నగరంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయాలి కోరుతూ 11వ డివిజన్ పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలో సిపిఎం జెండావిష్కరణ చేపట్టారు. శనివారం నిర్వహించిన సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమానికి 11వ డివిజన్ బిట్-1 శాఖ కార్యదర్శి ఆవుల పెంచలయ్య ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా నగర కమిటీ సభ్యులు పి సూర్యనారాయణ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య, జక్కా వెంకయ్య హయంలో 47 ఏళ్ల కిందట నెల్లూరులో పార్టీ రాష్ట్ర మహాసభలు జరిగిన్నాయి. ఇప్పుడు ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలో రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది ప్రతినిధులు పాల్గొని గత మూడేళ్ల కాలంలో పార్టీ చేసిన ఉద్యమాలు,పోరాటాలను సమీక్ష చేసుకొని రాబోవు మూడు సంవత్సరాల కాలంలో చేయబోయే ఉద్యమాలు,పోరాటాలను దిశ నిర్దేనం చేస్తారన్నారు. 3వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు జరిగే ప్రజా ప్రదర్శన



మరియు బహిరంగ సభలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు నాయకులు గోతం మురళి, టి .నారాయణ,మాదాల శ్రీమన్నారాయణ, పసుపులేటి. మల్లికార్జున,కెవీ. సుబ్బారావు, రవి,కర్తం బాబు,గువ్వల శ్రీనివాసులు,రామిశెట్టి శ్రీనివాసులు, బట్టేపాటి వెంకటేశ్వర్లు,కె.ఆనంద్, పి.ప్రవీణ్, గోపాల్,పిండికొట్టు.శ్రీనివాసులు,నాగరాజు పాల్గొన్నారు


నెల్లూరులో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : నెల్లూరులో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఫిబ్రవరి 3న సాయంత్రం 5 గంటలకు విఆర్‌సి హైస్కూల్లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈరోజు వలేటివారిపాలెం మండల కేంద్రంలో సిపిఎం నాయకులు బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. విస్తృతంగా గోడ పత్రికలను అంటించారు. సిపిఎం వలేటివారిపాలెం మండల ఇన్‌ఛార్జి జవిబి కుమార్ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఉద్యమాలు చేస్తుందన్నారు. పాలకులు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే సభలో అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలన్నారు. సిపిఎం వలేటివారిపాలెం మండల శాఖాకార్యదర్శి మాదాల రమణయ్య, సాదు చెన్నకేశవులు, చిరంజీవి తో పాటు స్థానికులు ఉన్నారు.


వలేటివారిపాలెంలో..